**వ్యవసాయ డిజిటల్ మిషన్**

రూ. 2817 కోట్లతో వ్యవసాయ డిజిటల్ మిషన్ అమలుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. వ్యసాయ శాస్త్ర విజ్ఞాన అధ్యయనానికి రూ. 3979 కోట్లు కేటాయించారు. వ్యవసాయ విద్య, నిర్వహణ తదితర అంశాలకు రూ. 2291 కోట్లు వెచ్చించనున్నారు. సుస్థిర పశుసంపద, వాటి ఆరోగ్యం, ఉత్పత్తికి రూ. 1702 కోట్లు కేటాయించారు. ఉద్యానవన పంటలకు రూ. 860 కోట్లు వెచ్చిస్తారు.



## రోజులు-ప్రాముఖ్యం

**సెప్టెంబర్ 2**

- ఏటా సెప్టెంబర్ 2న ప్రపంచ కొబ్బరి రోజుగా నిర్వహిస్తారు. 2009లో తొలిసారి ఈ రోజును చేపట్టారు. ఆసియా-పసిఫిక్ కోకోనట్ కమ్యూనిటీ ఈ రోజును నిర్వహిస్తుంది.




**పోషణ వారం**

- సెప్టెంబర్ 1 నుంచి 7 వరకు పోషణ వారంగా భారత్‌లో నిర్వహించారు. పోషకాహార ప్రాధాన్యం, వయసుల వారీగా ఎలాంటి ఆహారం తీసుకుంటే మంచిదనే అంశాలపై అవగాహన కల్పించారు.

**సెప్టెంబర్ 5**

- ఏటా సెప్టెంబర్ 5న జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం, ఇంటర్నేషనల్ డే ఆఫ్ చారిటీ నిర్వహిస్తారు. భారత తొలి ఉప రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సెప్టెంబర్ 5. ఉపరాష్ట్రపతిగా ఉంటూ రాష్ట్రపతి అయిన తొలి వ్యక్తి ఆయన. అలాగే ప్రపంచ సవాళ్లను ఎదుర్కోవడంలో స్వచ్ఛంద సేవకులు చేసే సేవకు గుర్తుగా ఇంటర్నేషనల్ డే ఆఫ్ చారిటీ కూడా నిర్వహిస్తున్నారు.

**7 శాతం వృద్ధి**

- 2024-25లో భారత ఆర్థిక వ్యవస్థ 7% వృద్ధిని సాధిస్తుందని ప్రపంచ బ్యాంక్ అంచనా వేసింది. ప్రైవేట్ వినియోగం పెరగడంతో పాటు పెట్టుబడి కూడా పెరిగినందున మంచి వృద్ధి ఉంటుందని ప్రపంచ బ్యాంక్ తన నివేదికలో పేర్కొంది. నిజానికి గతంలో ఈ అంచనా 6.6% మాత్రమే ఉంది. అంతకు మించి వృద్ధి ఉంటుందని తాజా నివేదికలో పేర్కొంది.

**అంతర్జాతీయ కార్మిక సంస్థ**

- కార్మికుల వేతనంలో పెరుగుదల లేదని అంతర్జాతీయ కార్మిక సంస్థ తాజాగా విడుదల చేసిన నివేదికలో పేర్కొంది. కొవిడ్-19తో పాటు కృత్రిమ మేధ కూడా ఇందుకు కారణమని ఆ సంస్థ విశ్లేషించింది. స్విట్జర్లాండ్‌లోని జెనీవా కేంద్రంగా




## అంతర్జాతీయం

అంతర్జాతీయ కార్మిక సంస్థ పని చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా కార్మికుల ఆదాయం 0.6% తగ్గిందని వెల్లడించింది. ఈ మొత్తం తగ్గుదలలో 2020-22 మధ్య కాలంలో 40% ఉందని పేర్కొంది.

**ప్రపంచ ఆరోగ్య సంస్థ**

- మొబైల్ ఫోన్ వాడకం వల్ల మెదడు క్యాన్సర్ రావడం జరగదని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొంది. సమగ్రంగా అధ్యయనం చేసిన తర్వాతే ఈ వివరాలను వెల్లడించింది. ఆస్ట్రేలియన్ రేడియేషన్ ప్రొటెక్షన్ న్యూక్లియర్ సేఫ్టీ ఏజెన్సీ నేతృత్వంలో ఈ అధ్యయనం కొనసాగింది. 22 దేశాల నుంచి సమాచారాన్ని సేకరించారు. 20 సంవత్సరాల పాటు ఈ అధ్యయనం కొనసాగింది.

**బ్రూనై, సింగపూర్ పర్యటన**

- ప్రధాని మోదీ సెప్టెంబర్ 3 నుంచి 5 మధ్య బ్రూనై, సింగపూర్ దేశాల్లో పర్యటించారు. బ్రూనై దేశంతో 40 సంవత్సరాల దౌత్య సంబంధాలు పూర్తయ్యాయి. ఆ దేశాన్ని పర్యటించిన తొలి భారత ప్రధాని మోదీ. యాక్ట్ ఈస్ట్ పాలసీలో భాగంగా ఈ పర్యటన కొనసాగింది. అలాగే సింగపూర్ దేశంతో పలు ఒప్పందాలు కుదిరాయి. వైద్యం-ఆరోగ్యం, విద్య-నైపుణ్య అభివృద్ధి, డిజిటల్ సాంకేతికతలతో పరస్పర సహకార ఒప్పందంతో పాటు సెమీ కండక్టర్ల వ్యవస్థల ఏర్పాటులో భారత్, సింగపూర్ భాగస్వామ్యం కానున్నాయి.

**కొలంబో సెక్యూరిటీ కాన్‌క్లేవ్**



- భారత్, శ్రీలంక, మాల్దీవులు, మారిషస్, బంగ్లాదేశ్ సభ్యదేశాలుగా ఉన్న కొలంబో సెక్యూరిటీ కాన్‌క్లేవ్ సచివాలయాన్ని కొలంబోలో ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు సంబంధించిన అవగాహన ఒప్పందంపై సభ్య దేశాలన్నీ సంతకం చేశాయి. 2011లో ఈ కూటమి ఏర్పాటయ్యింది. సముద్ర వ్యాపారం, తీర భద్రతకు సంబంధించి ఈ కూటమి కృషి చేస్తుంది.

**దక్షిణాఫ్రికా**

- భారత్, చైనా నుంచి పర్యాటకులను ఆకర్షించడానికి ట్రస్టెడ్ టూర్ ఆపరేటర్ పథకాన్ని దక్షిణాఫ్రికా ప్రవేశపెట్టింది. 2025 జనవరి నుంచి దీన్ని అమలు చేయనున్నారు. వీసా ఇచ్చే విధానంలో కూడా మార్పులను తేనున్నారు. పర్యాటక రంగంలో ఉపాధిని పెంచాలన్న లక్ష్యంతో ఆ దేశం ఈ నిర్ణయం తీసుకుంది.

**అమెరికా**

- ప్రపంచంలో శక్తి పరివర్తన దిశగా కీలక ముందడుగు పడింది. సహజ గ్యాస్‌ను కర్బన రహితంగా మార్చే ప్రాజెక్ట్ ఇది. అమెరికాలోని టెక్సాస్‌లో ఉండే బేటౌన్‌లో ఏర్పాటు కానుంది. ఈ తరహా ప్రాజెక్ట్ ప్రపంచంలో ఇది అతిపెద్దది. అబు ధాబి నేషనల్ ఆయిల్ కంపెనీ, ఎక్సాన్ మోబిల్ సంస్థలు సంయుక్తంగా ఏర్పాటు చేస్తున్నాయి.



**సుప్రీంకోర్ట్ జెండా, చిహ్నం**

- సుప్రీంకోర్ట్ కొత్త జెండా, చిహ్నాన్ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విడుదల చేశారు. నీలి రంగులో ఈ జెండా ఉంది. మధ్యలో అశోక చక్రంతో పాటు సుప్రీంకోర్ట్ భవనం, రాజ్యాంగ పుస్తకం ఉన్నాయి. చిహ్నంలో 'యతో ధర్మస్తతో జయః' అని సంస్కృత భాషలో దేవనగరి లిపిలో రాసి ఉంది. మహాభారతం నుంచి స్వీకరించారు. ఎక్కడ ధర్మం ఉంటుందో అక్కడ విజయం ఉంటుందని అని దీని భావం.



**త్రిపుర శాంతి ఒప్పందం**

- త్రిపురలో శాంతి ఏర్పాటు దిశగా కీలక

## జాతీయం

ముందడుగు పడింది. నేషనల్ లిబరేషన్ ఫ్రంట్ ఆఫ్ త్రిపుర (ఎన్ఎల్ఎఫ్‌టీ), ఆల్ త్రిపుర టైగర్ ఫోర్స్ (ఏటీటీఎఫ్)తో, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఈ శాంతి ఒప్పందం కుదిరింది. 35 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ చర్చలు దీంతో కొలిక్కి వచ్చాయి. త్రిపురలో గిరిజనుల సామాజిక-ఆర్థిక అభివృద్ధికి కేంద్రం రూ. 250 కోట్లు కేటాయించనుంది. సాయుధ బలగాల ప్రత్యేక అధికారాల చట్టాన్ని (ఏఎఫ్ఎస్పీఏ) ఆ రాష్ట్రంలో ఉపసంహరిస్తారు. ఎన్ఎల్ఎఫ్‌టీ, ఏటీటీఎఫ్ తీవ్రవాద చర్యలను నిలిపేస్తారు.

**సముద్ర ప్రతాప్**

- సముద్ర జలాల్లో కాలుష్యాన్ని అరికట్టేందుకు ఉద్దేశించిన సముద్ర ప్రతాప్‌ను గోవా షిప్‌యార్డ్ లిమిటెడ్ తయారు చేసింది. స్వదేశీ పరిజ్ఞానంతో ఈ తరహా వ్యవస్థ భారత్‌లో తయారు కావడం ఇదే ప్రథమం.



సముద్రల్లో చమురు ఒలికి పోకుండా చూడటంతో పాటు తీరంలో కాలుష్య కట్టడికి దీన్ని వినియోగిస్తారు.

**పశు సంపద గణన**

- పశు సంపద గణనకు '21 లైవ్‌స్టాక్ సెన్సస్' అనే యాప్‌ను పశు సంపద గణన శాఖ అందుబాటులోకి తెచ్చింది. భారత్‌లో ఈ తరహా గణనను 1919 నుంచి చేపడుతున్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఈ ప్రక్రియ కొనసాగుతుంది.

**అపరాజిత బిల్లు**

- అపరాజిత బిల్లును పశ్చిమ బెంగాల్ రాష్ట్ర శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. మహిళలపై అత్యాచారాలను అడ్డుకొనేందుకు ఉద్దేశించిన బిల్లు ఇది. అత్యాచార బాధితులు మరణించినా లేదా కోమాలోకి వెళ్లినా నేరం చేసిన వాడికి ఉరిశిక్ష విధిస్తారు. ఇందుకు భారతీయ న్యాయ సంహిత 2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023, పోక్సో చట్టాలను సవరించారు.

**వేదిక్-3డీ మ్యూజియం**

- వేదిక్-3డీ మ్యూజియాన్ని ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఏర్పాటు చేయనున్నారు. ఖగోళ శాస్త్రంతో పాటు వేద సాహిత్యానికి సంబంధించిన అంశాలు ఇందులో ఉంటాయి. 16 సంస్కారాలు, 64 కళలు, 18 విద్య స్థానాల పరిణామ క్రమాన్ని ఇందులో ప్రదర్శిస్తారు.

**మిషన్ యుద్ధ్ అభ్యాస్**

- నేషనల్ వన్ హెల్త్ మిషన్‌లో భాగంగా మిషన్ యుద్ధ్ అభ్యాస్‌ను రాజస్తాన్‌లోని అజ్మీర్‌లో నిర్వహించారు. ఆగస్ట్ 27 నుంచి 31 వరకు ఇది కొనసాగింది. వైరస్ వ్యాప్తిని అడ్డుకొనేందుకు ఇది ఉద్దేశించింది. మహమ్మారి సంసిద్ధతలో భాగంగా నేషనల్ జాయింట్ ఔట్ బ్రేక్ రెస్పాన్స్ టీం, ఐసీఎంఆర్ తదితర వ్యవస్థలు ఇందులో పాల్గొన్నాయి.

**పోబా రిజర్వ్ ఫారెస్ట్**

- అసోంలోని ధెమాజీ జిల్లాలో ఉన్న పోబా రిజర్వ్ ఫారెస్ట్‌ను వన్యప్రాణి సంరక్షణ కేంద్రంగా నోటిఫై చేయనున్నారు. 1924లో దీన్ని రిజర్వ్ ఫారెస్ట్‌గా ఏర్పాటు చేశారు. ఇది 10,221 హెక్టార్లు విస్తరించి ఉంది.



## క్రీడలు

**పారిస్ పారాలింపిక్స్**



- పారిస్ పారాలింపిక్స్‌లో భారత్ సెప్టెంబర్ 6 నాటికి 27 పతకాలను సాధించి 15వ స్థానంలో నిలిచింది. భారత్ 6 స్వర్ణాలు, 9 రజతాలు, 12 కాంస్య పతకాలను గెలుచుకుంది. తెలంగాణ రాష్ట్రానికి చెందిన దీప్తి జీవాంజీ కాంస్య పతకాన్ని గెలుచుకుంది.

**అజయ్ రాత్రా**

- భారత క్రికెట్ జట్టు క్రీడాకారుల ఎంపిక బాధ్యతను మాజీ వికెట్ కీపర్ అజయ్ రాత్రాకు అప్పగించారు.

**మిచెల్ బార్నియర్**

- ఫ్రాన్స్ కొత్త ప్రధానిగా మిచెల్ బార్నియర్ నియమితులయ్యారు. 'బ్రెగ్జిట్' ఒప్పందం లో ఆయన కీలక పాత్ర పోషించారు.

**రాజ్‌విందర్ సింగ్ భట్టి**

- సీఐఎస్ఎఫ్ డైరెక్టర్‌గా బీహార్ క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి రాజ్‌విందర్ సింగ్ భట్టి నియమితులయ్యారు.

**మెగసెసె అవార్డ్**

- ఆసియా నోబెల్‌గా పేరున్న మెగసెసె అవార్డును ఈ




## వార్తల్లో వ్యక్తులు/ నియామకాలు

ఏడాది అందుకోనున్న వారు- జపాన్‌కు చెందిన యానిమేటర్ మియాజాకి, భూటాన్‌లో విద్యా దాతృత్వ సంస్థను స్థాపించిన కర్మ పుంట్‌షో, వియత్నాం వైద్యుడు గుయెన్ తి గోక్, థాయిలాండ్‌కు చెందిన గ్రామీణ వైద్య ఉద్యమ సంస్థ.

**దల్జిత్ సింగ్ చౌధురీ**

- బీఎస్ఎఫ్‌నకు దల్జిత్ సింగ్ చౌధురీ నేతృత్వం వహించనున్నారు. 2025 నవంబర్ 30 వరకు ఆయన ఆ పదవిలో కొనసాగుతారు.

**యంగ్ లీడర్ అవార్డ్**

- జావెలిన్ త్రో క్రీడాకారుడు నీరజ్ చోప్రా, ప్రముఖ నటుడు ఆయుష్మాన్ ఖురానాలకు యంగ్ లీడర్స్ అవార్డ్ దక్కింది. ఫిక్కీ సంస్థ వీటిని ఇవ్వనుంది. 2020 ఒలింపిక్స్‌లో బంగారు పతకాన్ని గెలిచిన నీరజ్ చోప్రా, 2024 ఒలింపిక్స్‌లో వెండి పతకాన్ని సాధించాడు. నీరజ్ జావెలిన్‌త్రోలో బంగారు పతకాన్ని సాధించిన తొలి భారతీయుడు మాత్రమే కాదు, తొలి ఆసియా వాసి కూడా.




వి. రాజేంద్ర శర్మ
ఫ్యాకల్టీ
9849212411

